# ఆషాఢ మాసం వచ్చింది?

-వాణి

రాధారాణికి- రాజశేఖరానికి పెళ్ళయి ముచ్చటగా మూడునెలలేనా అవలేదు పెనుభూతంలా వచ్చి విరుచుకు పడింది అషాడమాసం ఆమెను తీసుకు వెళ్ళడానికి వచ్చాడు రాధ పెద్దన్నయ్య.

అతన్ని చూడగానే ఒళ్ళు మండింది శేఖరానికి. ఎవరో రాక్షసుడు తనని రాధని వేరు చేయడానికి వచ్చినట్లు తెగ బాధపడి పోతున్నాడు భర్త అవస్థను ఓరకంటితో కనిపెడుతున్న రాధ ముసి ముసిగా నవ్వుకుంటోంది. ఆ నవ్వు చూస్తున్న అతనికి దాంటికి కారం రాసుకున్నట్లుంది. భార్యవంక కోరకా మంటూ కోపపు చూపులు చూస్తున్నాడు.

“పోనీదురూ! వాళ్ళిద్దర్ని వేరు చేయడమెందుకు? అత్తగారూ–మావగారూ– ఎలాగూ లేరు. అత్తవారిల్లు వుండకూడదు రాధ ఇక్కడ ఆషాడమాసంలో అన్న పమ్మేరాదు. ఇప్పుడు రాధను పంప వద్దండి” గుసగుసలాడుతూ, పార్వతి భర్తకంకరంతో అంటోంది

ఆమాటాలు చెవినపడ్డ శేఖరంఆనం దానికి హద్దులేకపోయిం.. మా మంచి వదిన అనిసంబరపడిపోతూ మనస్సు లోనే ఆమెకి కృతజ్ఞతలు తెలియ చేసాడు

నీవన్నది నిజమేలే పార్వతీ; ఐతే పెద్దవాళ్ళు పెట్టిన ఆచారాన్ని ఎలాపాటిం

## పెయింటింగ్ విలువ
### కోటీ పదిలక్షల డాలర్లు

1878లో వేసిన ఒక పెయింటింగ్ వేలంపాటలో ఒక కోటి పదిలక్షల అమెరికన్ డాలర్లకు అమ్ముడుపోయింది. ఫ్రెంచ్ "ఇంప్రెషనిజం" చిత్రకారుడు ఎడ్వర్డు మానెట్ ఈ పెయింటింగ్ వేశారు. మూడు నిమిషాలపేపు మాత్రమే జరిగిన ఈ వేలంపాట 28లక్షల 80వేల డాలర్ల నుంచి ప్రారంభమయ్యింది.

చకుండా వుండటం. హేతువాద దృష్టితో ప్రతివిషయాన్ని భూతద్దంపెట్టి వెతికి ఎట్లు అంతనిశితంగా పరిశీలించడానికి అలవాటుపడని మనలాంటి కొద్దిపాటి చాదస్తం మిగిలిపోయిన కుటుంబాలలో ఈఆచారం పాటించకపోతే ఎలా? శంకరం తన ధర్మ సందేహం వ్యక్తం చేశాడు.

"అయితే నాదో సలహా" అంది పార్వతి. అన్నగారి మాటలకినీరసంగా మూలిగిన శేఖరం మనస్సు పార్వతి మాటలతోపోయిన ఆశతిరిగివచ్చి నీరసం కొద్దిగా తగ్గినట్లనిపించింది.

"వాళ్ళిద్దర్నీ ఊర్లు తిరగడానికి పంపించేస్తే?"

"బాగుంది నీ సలహా పెళ్ళయిన మర్నాడే మనింటికి వచ్చేసింది ఆ అమ్మాయి. వాళ్ళ వాళ్ళతో కొద్దిరోజులు గడపాలని ఆ అమ్మాయికుండదా? ఆ అమ్మాయిని తీసుకెళ్ళి తమ దగ్గర ఓ నెలరోజులుంచుకుందామని వాళ్ళవాళ్ళకుండదా? ఎంతసేపూ మన స్వార్థం గూర్చి చూసుకుంటే ఎలా? అంతేకాదు పార్వతీ మరో రహస్యం. ఇద్దరూ విడివిడిగా కొద్దిరోజులుంటే వాళ్ళలో విరహం అధికమయి. ఒకరిమీద మరొకరికి మరింత ప్రేమ పెరిగి మరింత దగ్గరవుతారు సుమా! ఆ తరువాత కలిసిన కలయికలో ఎంత మధురం— మజా వుందో తెలుసా?" చిలిపిగా కళ్ళెగరేస్తూ అన్నాడు శంకరం.

"మంచి సిద్ధాంతమే మీది. మొదట మీ సిద్ధాంతానికి బాధపడేది వాళ్ళా మీరా?" పార్వతి మాటలలో వ్యంగ్యం తొంగి చూసింది.

ఆ సమయంలో అన్నయ్యా రాజశేఖరానికి యముళ్ళా అగుపించాడు, వాడి సరదాలు— ముచ్చట్లూ తీరిపోయాయి కదూ! అందుకే అలా మాట్లాడుతున్నాడు. నా స్థానంలో వాడే వుంటే అప్పుడు తెలిసొచ్చేది తన బాధ. ఎద్దు పుండు— కాకికి రుచన్నట్లు తన బాధ ఎవరికి కావాలి? ఎవరితో చెప్పుకోడం?" కసిగా పళ్ళు పటపటమని కొరుకుతూ అనుకుంటున్నాడు రాజశేఖరం.

"మిమ్మల్ని ఒప్పించడం నా తరం కాదు బాబు"

"నేను నిన్ను పంపలేదా?"

"అందరూ మీలాగే వుంటారా?"

ఎవరి అభిరుచులు వాళ్ళవి. ఎవరి ఆలోచనలు వాళ్ళవి. ఎదుటివాళ్ళ ఆలోచనలు గమనించి వాటికి విలువియ్యాలనేదే నా అభిమతం.

"దీనిలో నేనేం తప్పుగా అన్నాను పార్వతీ!"

"మీరేం తప్పుగా అనలేదు మీతో వాదన పెట్టుకోడమే నాదే తప్పు." విసురుగా అచటినుండి కదలిపోయింది పార్వతి. తనమాట అర్థం చేసుకోదేం ఈ పార్వతి "ఎప్పుడూ నా అభీష్టానికి ఎదురు చెప్పని ఆమెకి ఈ రోజు ఏంటయింది?" అనుకుంటూ విసురుగా నడిచాడు శంకరం బయటకు.

రాధను వాళ్ళ అన్నయ్య తీసుకు వెళ్ళడానికి రిక్షాలు తెప్పించాడు. ఆమెకి కూడా వెళ్ళడానికి అంత ఇష్టం లేదు. ఈ చాదస్తపు ఆచారాలంటే ఆమెకీ ఏవగింపే. అయితే పెద్దవాళ్ళచాటున మనుగడ సాగిస్తున్న తనలాంటి యువహృదయాలు రాజీపడి బ్రతకడంనేర్చుకోవాలి అని సర్దుకుపోయేగుణం అలవర్చుకుందామె. ఒక్కర్తెగావున్ననాడు ఏ సమస్యా లేదు. పెద్దవాళ్ళతో కలిసి వున్ననాడే వస్తూవుంటాయి కొన్ని చిక్కులు. ఆచిక్కులు మరింత చిక్కుబడకుండా సమయస్ఫూర్తితో వాటిని తొలగించుకోడం అవసరం అనే పాఠం తల్లిద్వారా నేర్చుకుంది.

"నేను వెళ్ళివస్తాను." దుఃఖంతో కంఠం బొంగురుపోగా కళ్ళలో కన్నీరు

**అమ్మో . !**

భూమిలో నిక్షిప్తంచేస్తున్న అణుధార్మిక వ్యర్థపదార్థాల ప్రభావం కనీసం పదిహేనులక్షల సంవత్సరాల వరకూ వుండి తీరుతుందని అమెరికాకు చెందిన డాక్టర్ హెలెన్ కాడికాట్ హెచ్చరించారు. ఈ అణుధార్మిక వ్యర్థపదార్థాల వలన క్యాన్సర్ ప్రమాదాలు ఏర్పడతాయనీ, ఇప్పటి నుంచే తరుణోపాయాలు ఆలోచించాలని ఆ శాస్త్రవేత్త సూచించారు.

ఉలుకూ పలుకూ లేకుండా ఎక్కడో శూన్యంలోకి చూస్తున్నట్లు కిటికీరెక్కమీద చేతులుంచిబయటకు చూస్తున్నాడు

అతని తీరు చూసిన ఆమె అతనికి బాగానే కోపం వచ్చింది." అనుకుంది.

"నాకుమాత్రం మిమ్మల్ని వదిలివెళ్ళడం ఇష్టమా? నాకూ బాధలేదనా మీ భావన." ఏడుస్తున్నట్లు అందామె. ఆమె ఏడుపు వినగానే అతని మనస్సు మెత్తబడింది. బింకం సడలిపోయింది.

"ఛా .. ఛా.... రాణీ! ఏడవకు నీమీద కోపం నాకు లేదు. ఈ పెద్దవాళ్ళు పెట్టిన ఆచారాలమీద నాకుకోపం అంటూ ఆమె కన్నీరు తుడిచాడు.

"అయితే నామీద కోపం లేనట్టేనా? అమాయకంగా అడుగుతున్న ఆమెను ఒక్కసారి హృదయానికి హత్తుకుని

చిప్పిల్లాడుతూవుండగా అందామె. అతను పెదవుల్ని స[illegible] 'లేదు"

లక్కీ ఛాన్స్ కొట్టేసిన "లక్కీ" కుక్కగారికి పింఛను మంజూరయింది. పోలీసు పత్తేదారుశాఖలో రెండేళ్ళవయసున్నప్పుడు చేరిన ఈ కుక్కగారిపేరు లక్కీ. అమెరికాకు చెందిన ఈ కుక్కగారు అవిశ్రాంతంగా ఆరేళ్ళపాటు విధి నిర్వహణచేసి రెండేళ్ళ క్రిందట రిటైరయ్యారు, ఆయనగారి ప్రస్తుతవయస్సు పదేళ్ళు ఈయనగారు విధి నిర్వహణలో ఉంటూ పన్నెండు మంది నిందితులను పట్టుకునేందుకు సాయపడిందట! ఈయన ఉద్యోగమునుంచి రిటైరుకాగానే రోజుకు ఒకటిన్నర డాలరు వంతున పింఛను మంజూరు చేశారు వైద్య బిల్లులు అదనం. లక్కీగారు లక్కీ ఛాన్స్ కొట్టేశారు కదూ!

అన్నాడు ఆతను. అతని కౌగిలిలో ఆనంద లోకాలలో విహరిస్తున్న ఆమె అతని స్పర్శలో సుఖానుభూతులలో తేలిపోతున్న ఆమె ఈ సుఖం మళ్ళీ ఎన్నాళ్ళకో! అనుకుంటోంది.

"రాధా.... రాధా....!" పిలిచింది పార్వతి.

"వస్తున్నా అక్కయ్యా!" అంటూ అతని కౌగిలి విడిపించుకుని నలిగిన చీరను సరిచేసుకుంటూ బయటపడింది రాధ. ఈపాటి సుఖాన్నైనా కొంత సమయం వరకేనా దక్కనీయకుండా పానకంలో పుడకల్లా తయారవుతారు ఈ పెద్దలు." విసుక్కున్నాడు రాజశేఖరం.

బస్సు బయలుదేరింది. చేయి ఊపుతూ అతనికి వీడ్కోలు చెప్తున్న ఆమె కళ్ళలో కన్నీరు చిప్పిలాడుతూ వుంటే ఆమెకు వీడ్కోలు చెపుతూ గాలిలోకి చేతులు వూపుతున్న అతని కళ్ళల్లో కూడా విరహం. ఆ వేదన పెనవేసుకుపోగా వచ్చిన కన్నీరు అస్పష్టంగా కన్పిస్తోంది

ఆ ఇద్దరి హృదయాన్ని శారీరకంగా దూరంచేసి వారిని విరహాగ్నికి గురిచేస్తూ బస్సు ముందుకు దూసుకుపోయింది. ఆమె కనిపించకపోయినా కనిపించేవరకు బస్‌వంక రెప్పవేయకుండా చూస్తూ నిట్టూర్పు విడిచాడు రాజశేఖరం

ఆమె పుట్టింటికివచ్చి వారం రోజులయినా అవలేదు. రెండు ఉత్తరాలు అందుకుందామె

"ఏంటి రాధా! మీఆయన నీఎడబాటు సహించలేకపోతున్నాడు. మొత్తానికి మా బావగారిని కొంగుకి కట్టేసుకున్నావు." చిన్నఅన్నయ్య నవ్వుతూ అన్నాడు. ఆ మాటలకి రాధ ముఖం సిగ్గుతో అరుణిమ దాల్చింది.

"ఏంటి మరిదిగారూ! ఆపిల్లని అలా ఆటపట్టిస్తున్నారు మాచెల్లెమ్మ మిమ్మల్ని కొంగుకి కట్టేసుకోలేదు!" రాధ పెద్ద వదిన ఆమెకు సపోర్టుగా నిలిచి అంది.

"అవునురా, వదిన చెప్పింది నిజమే ఆమె అనుభవంమీద చెప్తోంది. అన్నయ్య ఆవిడ గీచినగీత దాటడుకదా!" పకపక నవ్వుతూ అన్నాడు ఆమె మూడో అన్నయ్య.

"మొత్తానికి ఉత్తరాలలో వున్న సారాంశమేంటే రాధా!" నాయుడుగో అన్నయ్య నవ్వుతూ అడుగుతున్నాడు. రాధ మరింత సిగ్గుపడిపోతోంది. ఆమె సిగ్గును గమనించిన పెద్దవదిన "మీ భార్యలకు మీరు ఏంరాసి ఉంటారో అవే సంగతులు— విన్నూ ఉంటాయి. పూరుకుంటూ ఉంటే ఆపిల్లని మరింత ఆటపట్టించుతున్నారు" మెత్తగా మందలిస్తూ అంది పెద్ద దిన. మిగతా తోడికోడళ్ళు ఈ దృశ్యాన్ని అవలోకిస్తూ ముసిముసిగా నవ్వుకుంటున్నారు.

"వాళ్ళ వేళాకోళానికేంగాని రాధా! లే... లే చప్పున స్నానం చేయి" పెద్దవదిన అనగానే ఎవరిమట్టుకు వాళ్ళు జారుకున్నారు. ఆ ఇబ్బందికరమయిన వాతావరణంనుండి తనని రక్షించినందుకు ఆమెకి కృతజ్ఞతలు తెలియజేస్తూ లేచింది రాధ

వొంటిమీద గోరువెచ్చని నీరు పడుతూవుంటే హాయిగా వుందామెకి. భర్త రాసిన రెండో వుత్తరంలో విషయాలు స్మరణకి రాగానే గగుర్పాటుతో శరీరం ఒక్క పర్యాయము పులకరించింది ఆ ఉత్తరం సమాచారమేమంటే అతను ఆమెఎడబాటును సహించలేక విరహాగ్నిలోనుండి మసయిపోతున్నాడు. ఆ అగ్నిని చల్లార్చుకోడానికి తను హోటల్ "మూన్ లైటులో" బస చేయబోతున్నాడు. ఫలానా రోజున ఏదో కారణంచెప్పి పెద్దల్ని ఒప్పించి హోటలుకి రావాలి. రాకపోతే తనకెంతో కోపం వస్తుంది. అనంతృప్తికి లోనవుతాను అని వార్నింగు ఇస్తున్నట్టు రాశాడు.

అయితే అతనికెలా వుందో, ఆమెకి అలాగే వుంది. అతన్ని వదిలి పెట్టి రావడానికి తనకూ ఇష్టంలేదు. అతనితో గడిపిన మధురక్షణాలు మాటిమాటికి ఆమె స్మృతిలో మెదులుతున్నాయి. అయితే తను ఏకారణం చెప్పి ఇంట్లో వాళ్ళను ఒప్పించి అతన్ని కలుసుకో గలదు మగవాళ్ళకి బోలెడన్ని అవకాశాలు వుంటాయి కాని ఆడదానికి వుం

వచ్చే సంచికనుంచే ప్రారంభం
గ్రంధే జగన్మోహన్ రచన
అతడు నా తండ్రి కాడు!
సస్పెన్స్ & మిస్టరీ సీరియల్

**చేపలు చచ్చిపోతున్నాయ్**

పది రోజుల క్రిందట ఆస్ట్రేలియా న్యూజిలాండ్‌లో అనేక చేపల్ని విగతజీవుల్ని చేసి వ్యాధి ఇటీవలి కాలంలో బంగ్లాదేశ్‌లో వ్యాపించింది ఈ వ్యాధికి గురయి బంగ్లాదేశ్‌లో లక్షల సంఖ్యలో చేపలు చనిపోతున్నాయి. నదులలో చెరువుల్లో చేపలు విగత జీవులై తేలియాడుతున్నాయనీ దేశమంతటా ఇదే పరిస్థితి ఉందని ఢాకా యూనివర్శిటీ జంతుశాస్త్ర విభాగం అధిపతి చెప్పారు. మొప్పలు, నోరు మున్నగు చోట్ల అల్సరీ సెల్ సిండ్రోమ్ వస్తూండటం ఈ వ్యాధి లక్షణం.

డవు. అతన్ని కలుసుకోడానికి వెళ్ళక పోతే నిజంగా అతనికి కోపం వస్తుంది. ఏం చేయడం?" పరిపరి విధాల ఆలోచిస్తోంది మనస్సు. తను ఇంటిలో వాళ్ళను ఒప్పించి- అబద్ధం ఆడి అతన్ని కల్సుకోడానికి వెళుతుంది. అయితే తరువాత ఈ విషయం తనవాళ్ళకి తెలిస్తే ఎంత సిగ్గుచేటు విషయం! తను చేయబోయే సాహసకార్యం తలుచుకోగానే ఆమె శరీరం భయంతో ఒక్కసారి జలదరించింది.

హోటలు "మూన్ లైటు" వేపు అడుగులేస్తోంది రాధారాణి. ఎన్నడూ అబద్ధం ఆడని తనకు స్నేహితురాలింటిలో ఫంక్షనుకి వెళుతున్నానని ఇంటిలో వాళ్ళను మభ్య పెట్టి ఇలా రావడం గొప్ప థ్రిల్‌గా వుంది. కొద్దిగా భయంకూడా కలగసాగింది.

"రాణీ.... రాణీ!" అంటూ ఆమె కెదురుగా వచ్చాడు రాజశేఖరం. పరిసరాలను కూడా పట్టించుకోకుండా ఆమె మృదువయిన చేతుల్ని తన చేతులలోకి తీసుకని మృదువుగా నిమురుతూ- ఇన్నాళ్ళు తాను అనుభవించిన విరహవేదన మరచిపోయినట్లు పరవశంగా ఆమెవంక చూస్తూ, అదే అవస్థలో ఆమె వున్నా పరిసరాలను పరికించిన ఆమె పదిమంది తమనే పరికిస్తున్నారన్న విషయం స్మరణకి రాగానే చప్పున తన చేతుల్ని విడిపించుకుంది, సిగ్గుతో ఆమె వదనం అరుణిమ దాల్చింది.

"సార్! ఇది ఈ పట్టణంలో మంచి పేరున్న లాడ్జి. మీరిలా అమ్మాయిల్ని కొట్టుకొచ్చి ఖర్మగాలి రెయిడింగు అయితే మా పరువేంకాను? మంచి పిట్టనే కొట్టుకొచ్చారు సార్. బందరు లడ్డూలా- బంగినపల్లి మామిడిపండులా వుందిగురూ మీరు తెచ్చిన సరుకు. ఆ లాడ్జీ మేనేజరు వెకిలిగా నవ్వుతూ అన్నాడు.

ఆ లాడ్జిమేనేజరు మాటలలో సారాంశం అవగతమవగానే అవమానంతో- సిగ్గుతో- కోపంతో కుంచించుకుపోయింది రాధారాణి, రాజశేఖరానికి వళ్ళు తెలియని పిచ్చికోపం వచ్చింది. వళ్ళు బిగు

వుగా వచ్చిన కోపాన్ని గుర్రానికి కళ్ళెంవేసి వెనక్కి లాగినట్లు అదుపులో పెట్టుకుంటూ "ఈమె నేను అగ్నిసాక్షిగా పెళ్ళాడిన పెళ్ళాంమోయి" అని గొణుక్కున్నాడు. "పిట్టల్ని కొట్టుకొచ్చిన ప్రతి మగవాడు పెళ్ళాం అనే చెప్పుకుంటారులే. జాగ్రత్త కన్నుగీటి వ్యంగ్యంగా నవ్వుతూ అన్నాడు.

అక్కడుండడానికి అసహ్యమనిపించి రాధచేయి పట్టుకుని బరబరా ఈడ్చుకుంటూ తీసుకుపోయాడతడు అక్కడ నుంచి.

"ఇల్లు వదలిబయటి ప్రపంచంలోకి అడుగుపెట్టిన ఆడదానిమీద ఈ మగవాళ్ళకి ఎంత చులకన భావం?" ఆమె ఆలోచిస్తోంది.

"రాణీ! ఏంటాలోచిస్తున్నావు? ఆ రాస్కెల్ మాటలనేనా? తేలికగా తీసుకుని మరిచిపో. ఎందుకొచ్చిన రభస అని వూరుకున్నానుకానీ లేకపోతే మక్కెలిరగతందును." అన్నాడు అతడు ఆమె దృష్టిని మరో వేపు మరల్చడానికి. అయితే ఆమె ఆ సంఘటనను మరచిపోలేకపోతోంది.

వెన్నెలరాత్రి ఆహ్లాదకరంగా వుంది వెండి ముద్దలా వసుధనంతటినీ పరుచుకున్న ఆ వెన్నెలవంక తన్మయత్వంగా చూస్తోందామె కిటికీలోనుండి బయటకు తన దృష్టిని సారించి.

"రాణీ! ఇంటికో ఏం చెప్పి రాగలిగావు?" కుతూహలం అతని కంఠంలో కొట్టొచ్చినట్లు కనిపించింది.

## గుండెపోటుపై సిగరెట్ల ప్రభావం

గుండెపోటుపై సిగరెట్ల ప్రభావం ఎక్కువగానే ఉంటుందంటున్నారు. అమెరికన్ పరిశోధకులు. అసలు సిగరెట్లు తాగని స్త్రీలకంటే రోజుకు అయిదు సిగరెట్లు తాగే స్త్రీలు గుండెపోటుకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా వున్నాయని వారు చెబుతున్నారు స్త్రీలకో గుండెపోటు రావడానికీ, ధూమపానం చేయడానికి దగ్గర సంబంధాలు వున్నాయని వారంటున్నారు.

"మా స్నేహితురాలు శాంతను చూసి చాలా రోజులయింది. వాళ్ళింటిలోనే ఈ రాత్రి భోజనం- పడక. రేపే రావడం." అని బయలుదేరాను. అదష్టం కొద్ది ఎవ్వరూ అడ్డు చెప్పలేదు.

"గుడ్! మంచి పనిచేశావు." మెచ్చుకోలుగా ఆమే వంక చూస్తూ అన్నాడుతను.

"ఊయలూగిన ఓ ఈ మనసు ....
తీయని స్నేహాల తీవెలపైనా ॥ఊ॥
కమ్మని చెలిమి రమ్మని పిలిచె....
మల్లెల పానుపు మనకై నిలిచె ప్రాణము నీవై....వరువము నీవై....సవ్వళించగా రావోయీ ॥ఊ॥

"చూశావా రాణీ? ఆపాట రికార్డు మన

## జపాన్‌లో పార్కింగ్ ఓ పెద్ద సమస్య?

జపాన్‌లో పార్కింగ్ ఓ పెద్ద సమస్య. ఈ దేశంలో కార్లుకొనుక్కోవాలంటే తమకు పార్కింగ్ ప్లేస్ ఉన్నట్లుగా సర్టిఫికెట్ సంపాయించుకోవాలి ఎందుకంటే ఈ దేశంలో పార్కింగ్ ప్లేస్ చాలా ఖరీదు. ఈ ఖరీదు భరించలేక అనేకమంది కార్లు కొనుక్కోడం కూడా మానేస్తున్నారు. కార్లు ఉన్నవారు ఎక్కడబడితే అక్కడ లాక్ చేసేసి వెళ్ళిపోతున్నారట. టోక్యో శివారులలో పార్కింగ్ ప్లేస్ లేదా గరాజ్ అద్దె నెలకి రెండువందల 25 డాలరులట. నగరంలో అయితే దీనికి పదిరెట్లు ఎక్కువ.

కోసమే వేశారేమో ఎవరో కమ్మని రాతిరి మనల్ని రమ్మని పిలుపిచ్చి ఆహ్వానిస్తున్నట్లు మనకోసం ఎదురు చూస్తూ ఈ రూమ్‌లో డబుల్‌కాట్ మంచంపై ఆ తీర్చినట్లు అమర్చబడ్డ ఫోంబెడ్డు నవ్వుతూ ఆమె భుజంపై చేయివేసి అన్నాడు అతని స్పర్శకి ఆమె శరీరం పులకరించి వింత అనుభూతికి లోనయింది.

"ఇదే మనకి మల్లెల పానుపు" గలగలమని నవ్వుతూ అన్నాడతను

ఆమె తన్మయత్వంగా అతని భుజం పైకి ఒరిగి పోయింది.

ఆమెను ఆప్యాయతగా పొదివి పట్టుకుని మంచంవైపు తీసుకెళుతున్నాడతను

అనంగపుటంచుల్ని చేరుకునే వేళ పారవశ్యంతో మేనుల్ని మైమరచే వేళ బయట టకటక శబ్దం చేస్తున్న బూట్ల శబ్ద లాఠీకర్ర కర్కశశబ్దంఅన్నారునారు ఆ ఆనందావస్థలో నుండి బైటపడ్డ వారికి గది బయట కోలాహలం దొరికిన జంటన్నీ పండబూతులు తిడుతున్న పోలీసుల కర్కశ శబ్దం వారి చెవులలో పడ్డాయి.

అతనికి ముచ్చెమటలు పోస్తున్నాయి కంగారు పడుతున్నాడు అతని కంగారు చూసి ఆమె కంపించుకు పోతోంది.

"చచ్చాం!" అన్నాడు అతను

"ఏంటయింది."

"ఈ లాడ్జీమీద పోలీసు రైడింగు జరిపారు మనం దొరికి పోతాం ఈరోజు వేళావిశేషం బాగోలేదు. అతనిగొట్టు అన్నట్టే జరిగింది. వాడే వాళ్ళకి ఈ వార్త చేర్చి ఉంటాడు. పళ్ళు పట పట కొరుకుతూ అన్నాడతను

"అయితే ఇప్పుడెలా? ఆమె డీలా పడిపోయింది. దొరికితే లేనిపోని అవమానానికి గురికావల్సివస్తుంది, అందరికీ తెలుస్తే ఎంత సిగ్గుచేటు విషయం? అని ఆలోచిస్తున్న ఆమెకి ఒక్కసారి అతని మీద కోపం వచ్చింది, "ఇతనివల్లే ఈ తంటా వచ్చి పడింది. ఈ ఆషాఢమాసం నెల్లాళ్ళు ఏదో ఓపిక పట్టి నిగ్రహించుకుంటే పోలే. అతనూ గోతిలో దిగాడు తననూ దింపాడు.

"ఎవరు లోపలి? మర్యాదగా తలుపు తీసి మాకు లొంగిపోండి." పోలీసుల కర్కశకంఠం కంచులా మోగింది.

రాజశేఖరంలో తెగింపు వచ్చింది. విసురుగా వెళ్ళి గడియతీశాడు.

"రండి బయటకు." హుంకరిస్తూ అన్నాడు జవాను.

"ఎందుకు రావాలి? మేం చేసిన తప్పేంటి?" కోపాన్ని అదుపులో పెట్టుకుంటూ అన్నాడు అతను.

"వీళ్ళందర్నీ చూశారా?"

పోలీసు జవాను మాటలకి ఆతను పరిసరాలను పరికించాడు. రెండుమూడు జంటల యువతీ యువకులు అపరాధం చేసినట్టు తలలు వొంచుకుని నిలబడి వున్నారు.

"చూశాను. అయితే?"

"వ్యభిచార నేరం క్రింద వాళ్ళను అరెస్టు చేసినట్లే మిమ్మల్నిద్దర్నీ కూడా అదేనేరం క్రింద అరెస్టు చేస్తున్నాం. నడవండి." హుంకరించాడు జవాను.

ఆమె శరీరం కంపించుతోంది. శరీరం చమటతో తడిసి ముద్దవుతోంది

"మేము భార్యాభర్తలమంటే నమ్మరేం?" విసుగ్గా విసురుగా అన్నాడతను.

"నీలాంటి వాళ్ళలాగే చెబుతారు"

"మర్యాదగా మాట్లాడడం నేర్చుకోండి. నేను ఫలానా వూరులో ఫలానా వుద్యోగం చేస్తున్నాను. ఫలానావాళ్ళు నా అత్తవారు-భావమరుదులు. కావల్సి వస్తే వాకబు చేసుకోండి కానీ మర్యాద అతిక్రమించకండి." రోషం-ఆవేశంతో

### కంతుల్ని కనుక్కునేందుకు గామా కెమెరా

అమెరికాకు చెందిన కొందరు శాస్త్రవేత్తలు "గామా కెమెరా" అనే ఒక పరికరాన్ని కనుగొన్నారు. ఈ పరికరం వలన శరీరంలో పెరిగే కంతుల్ని కనుక్కోవచ్చు. శరీరంలో పెరిగే కొన్ని కంతులు "ఎక్సరే" ఫోటోలకు అందవు. అటువంటి కంతులు ఈ గామా కెమెరాతో ఫోటో తీస్తే కనుక్కోవడం సాధ్యం! ఈ కంతుల్ని నయం చేసేందుకు ఎలుకల రక్తకణాలను ప్రేరేపించి కొన్ని ప్రతికారకాల (యాంటీబాడీస్) ను వారు తయారుచేశారు. వీటిని రోగి శరీరంలోకి పంపుతారు. అవి ఈ కంతుల పెరుగుదలను విరోధిస్తాయి.

మండిపడుతూ అన్నాడతను, "అతని వాలకం చూస్తే మిగతా పట్టుబడినవాళ్ళకి భిన్నంగా వుంది. అందుచేత పోలీసుకానిస్టేబుల్ కొద్దిగా జంకాడు.

"ఏమో! నాకు తెలియదు- మా యస్సైగారు కిందనున్నారు, అతనితో చెప్పుకోండి." అన్నాడు కొద్దిగా తగ్గి

"పదండి. నేను మాట్లాడతాను. అతను ముందుకు అడుగువేశాడు. తడబడుతున్న అడుగులతో అతన్ని అనుసరించింది ఆమె కానిస్టేబులు ముందు నడిచాడు మిగతా

### క్షీణ తగ్గుతున్న సూర్యుడు

సూర్యుని కాంతిలో కొంత తరుగుదల ఏర్పడిందంట! 1980 నుంచి ఇప్పటికి సూర్యకాంతిలో వెయ్యింట ఒకవంతు తగ్గిపోయిందట! ఒక అమెరికా ఉపగ్రహంలో పరికరాలు ఈ తరుగుదలను నమోదు చేశాయని కాలిఫోర్నియాలోని జెట్ ప్రపల్షన్ లేబరేటరీ సౌరపరిశోధకులు కనుగొన్నారని అమెరికా అంతరిక్షసంస్థ అధికారులు చెప్పారు.

సూర్యకాంతి ఇలా తగ్గుముఖం పడుతుండటంవల్ల భూమి మరోక మంచుయుగాన్ని చవిచూడవల్సి వస్తుందేమోనని కొందరు పరిశోధకులు అంటుండగా– జెట్ ప్రపల్షన్ లేబరేటరీ శాస్త్రవేత్తలు మాత్రం అలాంటి మార్పుకు అవకాశమేలేదని సూర్యకాంతిలో తరుగుదలదీర్ఘకాలం కొనసాగే అవకాశంలేదని స్పష్టం చేశారు. పదకొండేళ్ళ కొకసారి సూర్యునిపై ఏర్పడే మచ్చవలన సూర్యకాంతిలో తరుగుదల సంభవిస్తుందని, ఈ మచ్చల సంచలనం 1990 ప్రాంతంలో మరో దశగా పెరుగుతుందని సూర్యుడు తిరిగి కాంతిని పుంజుకుంటాడని వారు చెబుతున్నారు.

**జంటలు**

"సార్! రూములలో ఈ నాలుగు జంటలు దొరికారు. వినయంగా సెల్యూట్ చేసి యస్సైతో విన్నవిస్తున్నాడు కానిస్టేబులు తలపై కెత్తకుండా క్రిందికి లలో నున్న విషయాల్ని లాడ్జి యజమాని చూపిస్తోన్న పుస్తకాలను పరికిస్తున్నాడు ఎస్ ఐ. వాళ్ళని వ్యాను కెక్కించు తలపైకెత్తకుండానే ఆజ్ఞాపించాడు. లాడ్జి యజమాని దొరికిపోయిన దొంగలా అతనిముందు చేతులు జోడించి నిలబడి వున్నాడు.

"సార్! వీళ్ళు భార్యాభర్తలట. అతను చేస్తున్న ఉద్యోగం, ఆఫీసు. ఈ వూర్లో ఉన్న వాళ్ళ అత్తవారి గురించి చెపుతున్నాడు ఇతను. "రాజశేఖరం, రాధారాణిని చూపించి కానిస్టేబుల్ యస్.ఐతో విన్నవించుతున్నాడు. కాగితాల నుండి దృష్టిని తలపైకెత్తిచూసిన ఎస్.ఐ కేశవరావులో చెప్పలేనంత ఆశ్చర్యం. మూడు జతల కళ్ళు ఒక్కసారి ఒకరినొకరు చూసుకున్నాయి. కేశవరావు తమని అలా చూడ్డం రాజశేఖరానికి ఆశ్చర్యం కలిగిస్తుంటే రాధ కలసిగ్గుతో భూమిలోనికి దిగిపోతోందా అన్నట్టుంది.

"ఏంటమ్మా రాధా ఇదంతా?" అన్నాడు కేశవరావు. అంతవరకూ బిగబెట్టుకున్న ఏడుపు ఒక్కసారి పొంగిపొర్లుకొచ్చింది ఆమెకి.

"అన్నయ్యా! అంటూ బావురుమంది. ఒక్క ఉదుటనలేచి ఆమెవేపు నడిచాడు ఎస్.ఐ. ఆమెతలపై ఆప్యాయతగా రాస్తూ "ఏంటి బావగారూ! మాచెల్లెమ్మని ఇలా చిక్కుల్లో పెట్టారు? అదీ నేను ఈవూరిలో యస్సైగా వున్నాను. కాబట్టి